మొదటి పేజీ తరువాయిలు

తెలుగు సినిమాలకు జాతీయ అవార్డులు..
సీఎం జగన్ హర్షం

తెలిపారు. 69వ జాతీయ అవార్డులు తెలుగు చిత్ర పరిశ్రమకు బొనాంజాగా నిలిచాయని పేర్కొన్నారు. ఉత్తమ సాహిత్యానికి చంద్రబోస్ (కొండ పొలం) అవార్డు గెలుచుకోవటం సంతోషమని సీఎం అన్నారు.

భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మక జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 69వ జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. 2021 సంవత్సరానికి గానూ 'పుష్ప: ది రైజ్'లో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సాధించారు.

టక్కుటమార విద్యల్లో
చంద్రబాబు పీహెచ్‌డీ : సజ్జల

టక్కుటమార విద్యల్లో చంద్రబాబు పీహెచ్‌డీ చేశారు.. ఆయన తన విద్యలను అఖిల భారత స్థాయిలోనూ ప్రదర్శించారు. గోడలు దూకడం, అడ్డదారులు తొక్కడం టీడీపీకి అలవాటు" అని మండిపడ్డారు. "టీడీపీలో గతంలో అన్యాయంగా తొలగించిన ఓట్లను చేర్పించాం. ఉరవకొండలో అక్రమాలంటూ ఈనాడు తప్పుడు ప్రచారం చేస్తోంది" అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.

చదవండి: ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్.. కొత్త పెన్షన్, బియ్యం, ఆరోగ్యశ్రీకార్డులు..

"లక్షల దొంగ ఓట్లు ఇంకా ఉన్నాయి. వీటన్నిటినీ ఎన్నికల కమిషన్ తొలగిస్తే ప్రజా తీర్పు కచ్చితంగా వస్తుందని మా నమ్మకం. కుప్పం నియోజకవర్గంలో 30 వేల దొంగ ఓట్లు బయట పడ్డాయి. దొంగ ఓట్ల వ్యవహారంలో చంద్రబాబుకు భయం పట్టుకుంది. టీడీపీ అన్యాయంగా తీసేయించిన ఓట్లను మేము చేర్పించుకుంటాం. గతంలో చంద్రబాబు ఒకే ఇంటి నెంబర్ మీద 770 ఓట్లను చేర్పించారు. ఉరవకొండలో ఓట్ల తొలగింపులో చేసిన ప్రొసీజర్ సరిగా లేనందునే అధికారులను సస్పెండ్ చేశారు. అంతేకానీ ఓట్లను తొలగించారని కాదు. బ్లూఫ్రాగ్ అనే సంస్థకు ప్రభుత్వ డేటాని ఇచ్చారు. ఐటీ గ్రిడ్స్ అనే ఇంకో సంస్థను ఏర్పాటు చేశారు. దీనికి సేవామిత్ర అనే యాప్‌ని జోడించి ఓట్ల తొలగింపునకు పాల్పడ్డారు" అని సజ్జల ధ్వజమెత్తారు.

"ఈ యాప్ ను రాష్ట్రమంతా టీడీపీ కార్యకర్తల చేతిలో పెట్టి వైఎస్సార్‌సీపీ ఓట్లను తొలగించారు. సాక్షి పేపర్ చదివుతావా? ఏ టీవీ చూస్తారంటూ సర్వే చేశారు. వైసీపీ అనుకూలం అనుకున్న వారందరి ఓట్లనూ సుమారు యాభై లక్షలు తొలగించారు. ఎంతో పోరాటం చేసి మళ్ళీ కొంతవరకు మా ఓట్లను చేర్పించుకోగలిగాం. అలాంటి దిక్కుమాలిన పనులు చేయటంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. ఎలక్షన్ కమిషనర్‌ని చంద్రబాబు అప్పట్లో బెదిరించారు. అలాంటి పనులు మేము చేయాల్సిన పని మాకు లేదు. ఇంత సంక్షేమ కార్యక్రమాలు చేసే మేము భయపడాల్సిన పనిలేదు" అని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

ప్రాధాన్యత రంగాలకు సంబంధించి అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలి

ఆదేశించారు. నాడు- నేడులో భాగంగా జరుగుతున్న పనులను నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ లే-అవుట్ లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పూర్తయిన కాలనీలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసిన చోట సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కు చెబుదాం కింద వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించి సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు . అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల ద్వారా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా సరిహద్దు రాళ్లను వేసే ప్రక్రియను వేగవంతం చేయాలి

కాకినాడ, ఆగస్టు 24 : భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి సరిహద్దు రాళ్లను వేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్.. సర్వే సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి విజయవాడ సీసీఎల్ఎ కార్యాలయంలో నుంచి రీ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. రెండో దశ రీసర్వే పనులు, సరిహద్దు రాళ్లు వేసే ప్రక్రియ, మ్యుటేషన్, ఫైనల్ ఆర్వఓఆర్ తదితర అంశాలపై సీసీఎల్ఎ అధికారులు..జిల్లా కలెక్టర్లతో చర్చించి పలు సూచనలు చేశారు.

పరుగు పందాలను ప్రారంభించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి

యానం, నేటి మనదేశమ్, ఆగస్టు 24 : కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఫైవ్ కే రన్ ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఐదు కిలోమీటర్ల పరుగు పందాన్ని ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి ప్రారంభించారు. ఆయా కేటగిరిలో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థులకు త్వరలో బహుమతి ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ..

యానం వైద్య శాఖ అధికారి రవిశంకర్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రతినిధులు పీఈటీలు, నక్క సుబ్బన్న, చింతా వెంకన్న, కోచ్ పబ్బినేడి శేఖర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీల ట్రోఫీ ఆవిష్కరణ

గాజువాక, నేటి మన దేశమ్, ఆగస్టు 24 : పాతకర్నవానిపాలెం బీజేపి కార్యాలయంలో జిల్లా స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీల గోడపత్రిక, ట్రోఫీలను నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతులమీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ కల్చర్ ఫౌండేషన్ ,ట్రైన్ ,రైస్ స్వచ్ఛంద సంస్థ ల ఆద్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 27 నుండి 29 వరకు కబడ్డీ వాలీబాల్ ట్రోబాల్ పోటీలను వెయ్యి మంది క్రీకారులతో గాజువాక హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు దాస్,పేర్ల అప్పారావు ,శేఖర్, శివ,తాతారావు, గిరిధర్ నాయుడు ,రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీటి రోడ్ మంజూరుకై సిపిఎం నాయకులు డిమాండ్ !

నిరసన, ధర్నా కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మొస్య, సిపిఎం నాయకులు దేవన్న

అనంతగిరి, నేటి మనదేశమ్, ఆగస్టు 24 : అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ బొర్ర మెయిన్ రోడ్డు పులమామిడి చెట్టు నుండి బలియగుడ కొత్తవలస మీదుగా బొర్ర పంచాయతీ పూలుగూడ వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య సీపీఎం నాయకులు గెమ్మెల దేవన్న గెమ్మెల భీమరాజు ఆదోర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిల్లో మోస్య మాట్లాడుతూ గతంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మట్టి రోడ్డు వేసి జీఎస్పి పూర్తిగా వేయకుండా అక్కడక్కడ వేసి సుమారు 22 లక్షలు బిల్లులు మార్చుకున్నారని పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గత సంవత్సరం స్వయానా మన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గారు వచ్చి శంకుస్థాపన చేశారు. అయినా ఇప్పటికీ ప్రారంభం కాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గెమ్మెల దేవన్న, గెమ్మెల భీమరాజు, మాజీ వార్డు మెంబరు తామల చిన్నయ్య, తామల రమణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

సముద్ర భద్రత దేశ ఆర్థిక ప్రగతికి దోహదం
గీతంలో కమాండోర్ కె.శ్రీకాంత్

విశాఖపట్నం, నేటి మనదేశమ్, ఆగస్టు 24 : సముద్ర భద్రత దేశ ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని ముఖ్యంగా దేశంలోని 7516.6 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని రక్షించుకోవడం ఎంత ముఖ్యమో ఇతర దేశాలతో సంబంధాలను మెరుగు పరుచుకోవడం కూడా అంతే ముఖ్యమని నౌకాదళానికి చెందిన విశ్రాంత అధికారి కమాండోర్ కె.శ్రీకాంత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన భారత దేశ మేరీటైమ్ చరిత్ర, అవ కాశాలు, సవాళ్ళు అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచంలో 95 శాతం వాణిజ్యం సముద్రాల ద్వారానే జరుగుతోందని తెలిపారు. 36 దేశాలు భారతీయ సముద్ర ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని వాణిజ్య కార్య కలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాలలో ఆర్థిక సంక్షోభాలకు ఒక్కోసారి సముద్ర వాణిజ్యంలో నష్టాలు కారణం అవుతున్నాయన్నారు. దేశ భద్రతను కాపాడుకుంటూనే ఆర్థిక అవసరాలకు తగిన విధంగా సముద్ర వాణిజ్య రంగాన్ని వెన్నంటి ప్రోత్సహించడంలో భారత నౌకాదళం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అయితే అంతర్జాతీయ చట్టాలపై అవగాహన ఇంకా పెరగాలిసి ఉందని తెలిపారు. న్యాయ విద్యను అభ్యసించే యువత వీటి పై పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు అధ్యక్షత వహించారు.

అప్పన్న హుండీలో రూ.100 కోట్ల చెక్కు కలకలం



సింహాచలం, నేటి మనదేశమ్, ఆగస్టు 24 : అప్పన్న స్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపులో లభ్యమైన రూ.100 కోట్ల చెక్కు తీవ్ర కలకలం రేపింది. బుధవారం సింహగిరిపై ఆదాయం లెక్కింపు సమయంలో హుండీలో బొడ్డేపల్లి రాధాకృష్ణ పేరుతో ఉన్న చెక్కును సిబ్బంది గుర్తించారు. దానిపై శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం అని ఆంగ్లంలో రాసి ఉంది. తేదీ లేకుండా ఉన్న ఈ చెక్కుపై నగదు మొత్తం రాయాల్సిన చోట ముందుగా రూ.10 రాసి కొట్టేసి.. దాని పక్కనే రూ.వంద కోట్లు అంకెల్లో వేశారు. ఇది ఎంవీపీ కాలనీ కొటక్ మహీంద్ర బ్యాంకుకు చెందినది కావడంతో నిర్ధారణ కోసం దేవస్థానం అధికారులు సంబంధిత బ్యాంకును సంప్రదించారు. ఆ ఖాతాలో కేవలం రూ.17 నిల్వ ఉన్నట్లు తెలుసుకుని అవాక్కయ్యారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఇలా చేసి ఉండవచ్చని, లేదా, లభ్యమైన చెక్కును ఇలా హుండీలో వేసి ఉండొచ్చని భావిస్తున్నారు.

వలస కార్మికుల మృతిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

అచ్యుతాపురం, నేటి మనదేశమ్, ఆగస్టు 24 : వలస కార్మికుల మృతిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు . వలస కార్మికులు నివసిస్తున్న షెడ్ల వద్ద పర్యటించి గురువారం సిఐటియు నాయకులు ఏపీఐఐసీ జెడ్ ఎమ్ ఎస్ త్రినాధరావుకు మెమోరాండం అందించారు . ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ పని కోసం వేల కిలోమీటర్లు వచ్చిన వలస కార్మికులు కష్టాలతో జీవనం సాగిస్తున్నా , ప్రభుత్వాలు నుండి ఎటువంటిసాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . కార్మిక శాఖ(మైగ్రేషన్ యాక్ట్) వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయాలన్నారు . ఒరిస్సా , బెంగాల్ , జారండ్ , బీహార్ , ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్ నుండి కార్మికులు ఎంతమంది వస్తున్నారు , ఏ పరిశ్రమ లో పనిచేస్తున్నారు , ఎక్కడ నివాసం , వారికి వేతనాలు ఎంత ఇస్తున్నారు అనే విషయాలు కార్మిక శాఖ, ఏపీఐఐసీ వద్ద వివరాలు ఉండాలన్నారు . వలస కార్మికులు తీసుకొచ్చిన కాంట్రాక్టర్ కార్మికులకు మౌలిక వసతులు సైతం కల్పించకుండా పది నుండి 50 మందిని ఒకే షెడ్డులో ఉంచి వారి శ్రమను పారిశ్రామిక వేత్తలకు దోచిపేడుతున్నారన్నారు . 8 గంటల పని చేయవలసిన కార్మికులు 12 నుంచి 24 గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు . వలస కార్మికుల మరణాలపై సుమోటుగా తీసుకొని విచారణ చేపట్టాలని, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

IndoStar Home Finance Private Limited

Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 **Tel:** +91 22 45107701
Email: contact@indostarhfc.com; **Website:** www.indostarhfc.com

నోటీసు

పేరా 93 మాస్టర్ ఆదేశాలు - నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ - హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్‌బ్యాంక్) ఆదేశాలు, 2021 ప్రకారం, ఇందుమూలముగా తెలియచేయుట యేమనగా మా కంపెనీ ఆఫీసు ప్రస్తుతం పాత సర్వే నెం.445/1, కొత్త సర్వే నెం. 301/2, పెద్దపాడు రోడ్డు, పాత్రునివలస గ్రామం మరియు పంచాయతీ, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532001 దగ్గర పనిచేయుచున్నది. ఈ ఆఫీసు **23వ తేది నవంబర్ 2023**న, వ్యాపార వేళలు ముగిసే సమయం నుంచి మూసివేయబడును. కార్యకలాపాలు ఇక నుంచి దగ్గర ఉన్న మా బ్రాంచి ఇండోస్టార్ హెూమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇం.నెం.301/5, మొదటి అంతస్తు, విశాఖ బి కాలనీ, పెద్దపాడు రోడ్డు, మహాలక్ష్మీ ప్లైవుడ్ అప్‌స్టెయిర్స్ శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001కు మార్చబడును. మీకు యేవిధమైన సహాయము కావలసినచో, మీరు పైన పేర్కొనబడిన మార్పిన అడ్రసులో విచారించవచ్చును లేక ఇ-మెయిల్ ద్వారా **contact@indostarhfc.com** కు సంప్రదించవచ్చును.
ఈ నోటీసును కంపెనీ వెబ్‌సైట్ **(www.indostarhfc.com)** లో కూడ చూడవచ్చును.

ఇండోస్టార్ హెూమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున,
సం/-
నిధి నదాని,
కంపెనీ సెక్రటరీ
తేది: 24-08-2023

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: స్ట్రీటవర్క్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయము: 3వ అంతస్తు, బ్లూమూన్, రాజ్‌భవన్ రోడ్డు, ఐటిసి కాకతీయ హెూటల్ తరువాత, బేగంపేట్, హైదరాబాద్ - 500016. **వెబ్‌సైట్ :** www.shriramfinance.in

SHRIRAM City MONEY WHEN YOU NEED IT MOST

రూల్-8(3) ద్వారా భౌతిక స్వాధీనత నోటీసు

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా NCLT, చెన్నై తీర్పు ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ని "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనం చేయడమైనది. తదుపరి, తేది 30-11-2022 నుండి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికెట్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్" పేరును "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా తేది 30-11-2022 నుంచి మార్చబడినది.
ఈ క్రింద పేర్కొన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 నిబంధనల క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002(సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3లో చదవబడిన సెక్షన్ 13(12) ప్రకారం సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు)ను అనుసరించి, ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. ఆ తరువాత ఋణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు. కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు చట్టంలోని సెక్షన్ 14 రూల్స్ ప్రకారం గౌరవ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, విశాఖపట్నం వారి ఉత్తర్వుననుసరించి SFL యొక్క అధీకృత అధికారి ఈ క్రింద వివరించబడిన తనఖా ఆస్తులను **23 ఆగష్టు 2023** న భౌతికంగా స్వాధీన పరుచుకోవడమైనది.

రుణగ్రహీతల పేరు & చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ ఉన్న మొత్తం
1) M/s గరుడవేగ పోర్‌షైన్ ఏలూరు ఎంటర్‌ప్రైసెస్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ ప్రభాకరరావు ఏలూరు, నివాసం: డోరు నెం. 36-46-57, రెడ్డి కంచరపాలెం, విశాఖపట్నం (తా.)(జిల్లా)-530016. 2) ప్రభాకరరావు ఏలూరు, S/o శంకరరావు ఏలూరు 3) టేకు దేవి, D/o టేకు కృష్ణ 4) శంకరరావు ఏలూరు S/o రాములు ఏలూరు మీరందరి నివాసం: డోరు నెం. 49-21-3 (పాతది) & డోరు నెం. 49-21-3/1(కొత్తది), లలితానగర్, అల్లిపురం వార్డు, విశాఖపట్నం (తా.)(జిల్లా) పిన్ నెం.-530004	రూ.36,59,499/- (ముప్పై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (లోన్ అకౌంట్‌నెం.RSVISTF 2008040001), 28-04-2022 నాటికి తదుపరి వడ్డీతో పాటు, డిమాండ్ నోటీస్ తేది : 28-04-2022

ఆస్తి యొక్క వివరాలు

135 చ.గ.లు లేదా 112.87 చ.మీ.లు విస్తీర్ణ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు టైల్స్‌తో విస్తీర్ణం 115 చ.అ.లు కలదు. పాత డోరు నెం.49-21-3, పాత అసెస్‌మెంట్ నెం. 1086103912. ప్రస్తుత డోరు నెం. 49-21-3/1, అసెస్‌మెంట్ నెం. 1086540068, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112311డి01 0080737. ఇది లలితానగర్ టౌన్ సర్వే నెం.686 పరిధిలో అల్లిపురం వార్డు, జివియంసి విశాఖపట్నం పరిధిలో, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ద్వారకానగర్ పరిధిలో కలదు. మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నవి.
తూర్పు వైపు: యేలూరు దేవేంద్రరావు, యేలూరు గణేష్, యేలూరు మహేష్ గారి ఆస్తులు (డోరు నెం. 49-21-4)
పడమర వైపు : యేలూరు యేదుమూర్తి గారి ఆస్థి (డోరు నెం.49-21-3)
దక్షిణం వైపు : 20 అడుగుల సిసి రోడ్డు
ఉత్తరం వైపు: సిసి లేను మరియు తరువాత ఇల్లు ఇతరులది.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా పైన పేర్కొన్న స్థిర ఆస్తులను SFL కంపెనీవారు భౌతికంగా స్వాధీన పరుచుకున్నారు. కావున రుణ గ్రహీతలు లేదా ఎవరైనా ఇతరులు ఈ నోటీసు తర్వాత సదరు ఆస్తులను విక్రయించుట గాని, లీజు లేదా మరే ఇతర విధంగా వ్యవహరించడం గాని, SFL వారి వ్రాత పూర్వక ముందస్తు సమ్మతి లేకుండా పైన నోటీసులో పేర్కొన్న ఏ ఆస్తిని కూడా అన్యాక్రాంతము చేయకూడదు.

స్థలం : విశాఖపట్నం **సంతకం/- అధీకృత అధికారి**
తేది : 23-08-2023 **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**